# మనం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల, నారాయణ పేట, వనపర్తి

శనివారం । 18 । ఏప్రిల్ । 2026 పేజీలు: 10


## ఉపాధి హామీ పనుల పనితీరుపై అడిషనల్ కలెక్టర్ ఆరా...



- నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్

2

# ప్రమాదాల్లో ప్రాణరక్షణకు 'గోల్డెన్ అవర్' ఎంతో కీలకం



- నాగర్కర్నూల్లో సీపీఆర్ అవగాహన కార్యక్రమం....
- ప్రాణరక్షణలో పోలీస్ పాత్ర కీలకం కానుంది....
- జిల్లా కలెక్టర్ స్వయంగా సిపిఆర్ నిర్వహణ....
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్....

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో రోడ్డు భద్రత, ప్రజల ప్రాణాల సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించినఅరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిపిఆర్ నిర్వహణపై జిల్లా కలెక్టర్ స్వయంగా సిపిఆర్ నిర్వహించి అవగాహన కల్పించడం జరిగింది.

2



# కూలీల రాక.. మస్టర్ల మోత..

పల్లెల్లో ఉపాధి హామీ జోరు!

- పని దొరికింది
- పల్లె మెరిసింది
- ఉపాధి హామీ పనుల్లో కూలీల కేక

2





# బ్యాంక్ గ్యారంటీ లేనిదే ధాన్యం లేదు

అగ్రిమెంట్ తప్పనిసరి

కేటాయించిన మిల్లులోనే దిగుమతి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

2

జిల్లాలో రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపులో కఠిన నిబంధనలు అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్పష్టం చేశారు.

# ప్రమాదాల్లో ప్రాణరక్షణకు ‘గోల్డెన్ అవర్’ ఎంతో కీలకం

- నాగర్కర్నూల్లో సీపీఆర్ అవగాహన కార్యక్రమం....
- ప్రాణరక్షణలో పోలీస్ పాత్ర కీలకం కానుంది....
- జిల్లా కలెక్టర్ స్వయంగా సిపిఆర్ నిర్వహణ....
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్....







ఉమ్మడి మహబూబ్ నగర్ ఏప్రిల్ 17 (మనం బ్యూరో): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో రోడ్డు భద్రత, ప్రజల ప్రాణాల సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించినఅరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిపిఆర్ నిర్వహణపై జిల్లా కలెక్టర్ స్వయంగా సిపిఆర్ నిర్వహించి అవగాహన కల్పించడం జరిగింది.

రోడ్డు ప్రమాదాల సమయంలో తక్షణ స్పందన, గాయపడిన వారికి ప్రాణరక్షణ కల్పించే గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతతో పాటు సీపీఆర్ నిర్వహణపై జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి కుమార్ పోలీస్ అధికారులకు విస్తృతంగా శిక్షణ, అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరై మాట్లాడుతూ.... రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించడం మంచిదన్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రమాదం జరిగిన తొలి గంటను గోల్డెన్ అవర్ గా పరిగణిస్తారన్నారు. ఈ సమయంలో అందించే వైద్య సహాయం అత్యంత కీలకమని కలెక్టర్ వివరించారు. ప్రమాద స్థలానికి చేరుకున్న వెంటనే బాధితుల పరిస్థితిని అంచనా వేయడం, అవసరమైన ప్రాథమిక వైద్య సహాయం అందించడం, అలాగే సీపీఆర్ నిర్వహణ ద్వారా గుండె ఆగిపోయిన వ్యక్తుల్లో ప్రాణం నిలుపుకునే అవకాశాలు పెరుగుతాయన్నారు. ప్రతి పోలీస్ అధికారి ఈ నైపుణ్యాన్ని తప్పనిసరిగా నేర్చుకోవాలన్నారు. ఇది కేవలం విధి నిర్వహణకే కాకుండా సమాజ సేవలోనూ కీలకమని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. రోడ్డు భద్రతా చర్యలు కేవలం నియమాలు అమలు చేయడానికే పరిమితం కాకుండా, ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఉండాలని తెలియజేశారు. ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు ట్రాఫిక్ నియమాలపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. వాహనదారుల్లో బాధ్యతాయుత ప్రవర్తనను పెంపొందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు.

ఈ సందర్భంగా నిపుణుల ఆధ్వర్యంలో సీపీఆర్ నిర్వహణ విధానాన్ని ప్రాక్టికల్గా ప్రదర్శించారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, బాధితుడిని ఎలా ఉంచాలి, ఛాతీపై ఒత్తిడి ఎలా ఇవ్వాలి వంటి అంశాలను వివరంగా చూపించారు. పోలీస్ అధికారులు కూడా ప్రత్యక్షంగా పాల్గొని సీపీఆర్ పద్ధతులను అభ్యసించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి నాయక్, జిల్లా పోలీస్ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనుల పనితీరుపై అడిషనల్ కలెక్టర్ ఆరా

- నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్

ఉమ్మడి మహబూబ్ నగర్ ఏప్రిల్ 17 (మనం బ్యూరో): నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ శుక్రవారం బల్మూరు మండలంలోని బాణాల గ్రామపంచాయతీ సందర్శించడం జరిగింది. గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులనుపై ప్రత్యక్షంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో అదరపు కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామంలో ఉపాధి కూలీ పనులు జరుగుతున్నాయా, లేదా అన్న విషయంపై కూలీలతో స్వయంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోజువారీగా వెళ్తున్న కూలీలపై పెండింగ్ కూలీ డబ్బులు విషయంలో తగు చర్య తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామపంచాయతీలో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను అదరపు కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. లబ్ధిదారులు ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించడం జరిగింది. బాణాల గ్రామ పంచాయతీలోని ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు చెడు అలవాట్ల వైపుకు వెళ్లకుండా ఉండాలని, వారిలో సామాజిక స్పృహ కలిగేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులతో కలిసి అడిషనల్ కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. తధానంతరం బల్మూరు మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ, ఎంపీడీవో, ఎంపిఓ, హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శితో పాటు ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కూలీల రాక..మస్టర్ల మోత..పల్లెల్లో ఉపాధి హామీ జోరు!

- పని దొరికింది
-పల్లె మెరిసింది
- ఉపాధి హామీ పనుల్లో కూలీల కేక



ఊరుకొండ ఏప్రిల్ 17 (మనం న్యూస్): స్థానిక మండల పరిధి వ్యాప్తంగా శుక్రవారం గ్రామల పరిధిలో ఉపాధి హామీ పనులు జోరుగా కొనసాగుతున్నాయి. భారతదేశ గ్రామీణ ప్రాంతాల 'వెన్నెముక'గా పేద కుటుంబాలకు జీవనోపాధి భరోసాగా నిలిచిన పథకం 'వికసిత్భారత్ జి రామ్ జి'(వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ )వ్యవసాయ పనులు ముగిసిన సమయంలో కూలీలు వలస వెళ్లకుండా గ్రామంలోని పనులు కల్పిస్తూ ఈ పథకంలో పనులు జోరుగా కొనసాగుతుందని ఎండలు సైతం లెక్కచేయకుండా పనుల్లో కూలీలు నిమగ్నమై చూపిస్తున్న హుషారు అభినందనీయమని మండలంలోని వివిధ గ్రామలప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుత వేసవికాలంలో ఉపాధి హామీ పనుల అత్యంత జోరుగా జరుగుతున్నాయి.ఉదయాన్నే పలుగు పార చేతబట్టి కూలీలు పనులకు తరలి వెళుతున్నారని ముఖ్యంగా చెరువుల్లో పూడికతీత,కందకల తవ్వకం,మొక్కలు నాటడం,బీడు భూములను చదును చేయడం,వ్యవసాయ క్షేత్రాల వద్ద మట్టి రోడ్ల నిర్మాణం,వంటి పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని వేసవిలో నీటి నిల్వలు పెంచే పనులన ప్రాధాన్యత నిస్తూ ముందుకు సాగుతున్నారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ కూలీలు ఉత్సాహంతో పని చేస్తున్నారు.మహిళలు కూడా పెద్ద సంఖ్యల్లో పాల్గొంటూ పనుల్లో తమ భాగస్వామ్యాన్ని చాటుకుంటున్నారు. ఉదయం 7 గంటలకు పనులకు హాజరవుతూ నిర్ణీత కొలతల ప్రకారం పనులను పూర్తి చేసి వేతనం అందుకోవడంలో కొంత 'ఆలస్యం' అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.క్షేత్రస్థాయిలో సర్పంచులు అధికారులు పనులను పర్యవేక్షిస్తున్నారని కూలీలకు త్రాగునీరు నీడ ప్రథమ సౌకర్యాలు వంటివి కల్పించాలని కోరుతున్నారు.ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు ఆర్థిక భద్రత కల్పిస్తుంది.గ్రామాల్లో పనులు లభించడం వల్ల పట్టణాలకు వలసలు తగ్గ ముఖం పట్టాయని ముఖ్యంగా దళితులు, గిరిజనులు,చిన్న సన్నకారు,రైతులు భూముల్లో గ్రామాలలో పనులు చేపట్టడం వల్ల వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుందని ఆకాంక్షిస్తున్నారు.‘పలుగు పారతో పసిడి పండించే‘ఉపాధి హామీ కూలీల శ్రమ గ్రామీణ భారత ప్రగతికి పునాది అని,ఇటువంటి పనులను ప్రోత్సహించడం వారి వేతనాలు సకాలంలో అందేలా చూడటం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని కూలీలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# బ్యాంక్ గ్యారంటీ లేనిదే ధాన్యం లేదు

అగ్రిమెంట్ తప్పనిసరి – కేటాయించిన మిల్లులోనే దిగుమతి
జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి



వనపర్తి, ఏప్రిల్ 17 మనం న్యూస్: జిల్లాలో రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపులో కఠిన నిబంధనలు అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్పష్టం చేశారు. మిల్లులకు ధాన్యం ఇవ్వాలంటే తప్పనిసరిగా 10 శాతం బ్యాంక్ గ్యారంటీతో పాటు అగ్రిమెంట్ చేసుకోవాలని సూచించారు. బ్యాంక్ గ్యారంటీ, అగ్రిమెంట్ సమర్పించని మిల్లులకు ధాన్యం కేటాయించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.

శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైస్ మిల్లర్ల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం కోట్లాది రూపాయల విలువైన వరి ధాన్యాన్ని ముందస్తుగా మిల్లులకు అందజేస్తోందని, అందువల్ల మిల్లర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కేటాయించిన ధాన్యంలో 10 శాతం మేర బ్యాంక్ గ్యారంటీ ఇవ్వడం, అగ్రిమెంట్ చేసుకోవడం తప్పనిసరి అని పేర్కొన్నారు.

రబీ సీజన్లో వరి కోతలు ప్రారంభమయ్యాయని, త్వరలోనే కొనుగోళ్లు ప్రారంభించి బ్యాంక్ గ్యారంటీ సమర్పించిన మిల్లులకు ధాన్యం కేటాయిస్తామని తెలిపారు. ఇప్పటికే కొంతమంది మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ ఇచ్చారని, వారు సమర్పించిన గ్యారంటీ మేరకే ధాన్యం కేటాయిస్తామని చెప్పారు.

గతంలో డిఫాల్ట్ అయిన మిల్లులు తమ బకాయిలను త్వరగా క్లియర్ చేసుకోవాలని సూచించారు. గత సీజన్కు సంబంధించిన పెండింగ్ బియ్యాన్ని వెంటనే ఎఫ్సీఐకు అప్పగించాలని ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన గడువును వినియోగించుకోవాలని మిల్లర్లకు సూచించారు.

ఇకపై కేటాయించిన మిల్లులోనే ధాన్యం దిగుమతి చేయాలని, వేరే చోట దింపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటివరకు బ్యాంక్ గ్యారంటీ ఇవ్వని మిల్లర్లు వెంటనే గ్యారంటీ, అగ్రిమెంట్ పూర్తి చేసి ధాన్యం స్వీకరణకు సిద్ధంగా ఉండాలని సూచించారు.

సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్ కుమార్, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డీఎం సివిల్ సప్లై ఆంజనేయులు, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, ఇతర మిల్లర్లు పాల్గొన్నారు.

# జిల్లాలో రబీ సీజన్కు

## వరి కొనుగోలు ఏర్పాట్లు పక్కాగా చేయాలి



**- వరి కొనుగోలులో అధికారులు ఎక్కడైనా అలసత్వం ప్రదర్శించినా కఠిన చర్యలు తప్పవు....**
**- కొనుగోలు కేంద్రాల దగ్గర రైతులకు వేసవి కాల దృష్ట వసతులు ఏర్పాటు చేయాలి...**
**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్...**

ఉమ్మడి మహబూబ్ నగర్ ఏప్రిల్ 17 (మనం బ్యూరో): శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఐ.డీ.ఓ.సీ భవనంలో సన్నాహక, వరి కొనుగోళ్లపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాబోయే రబీ 2025-26 సీజన్కు సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా సహకార అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా మార్కెటింగ్, రవాణా, లీగల్ మెట్రాలజీ అధికారులు, డీసీఓల, సీఈఓలు, డీఆర్డీఓల, ఏపీఎంలు, మండల వ్యవసాయ అధికారులు, వరి, గన్నీ రవాణా కాంట్రాక్టర్లు, ఏఎంసీ కార్యదర్శులు, సివిల్ సప్లైస్ అధికారులు, బాయిల్డ్, రైస్ మిల్లుల ప్రతినిధులతో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ అమరేందర్, ఉన్నతాధికారులతో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించడం, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై సమగ్రంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ......, ధాన్యం సేకరణ గరిష్ట స్థాయికి చేరుకున్న నేపథ్యంలో, నిల్వల వద్ద ఆలస్యం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అవసరమన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా రబి సీజన్లో 1,87418 ఎకరాల్లో దాదాపుగా 1 లక్ష 20 వేల మంది రైతుల నుండి 4 లక్షల 44033 మెట్రిక్ టన్నుల వరి దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారన్నారు. రైతులు తమ పంటకు న్యాయమైన ధర పొందేలా ప్రభుత్వం చేపట్టిన వరి కొనుగోలు కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. వరికి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పించిన సాధారణ రకం రూ. 2,369/క్వింటాల్, ఏ-గ్రేడ్ రకం రూ. 2,389/క్వింటాల్ మద్దతు ధర ప్రకారం రైతులకు అందించాలన్నారు. అదేవిధంగా రాష్ట ప్రభుత్వం అదనంగా క్వింటాలుకు

రూ. 500 చొప్పున రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రవాణా ప్రక్రియను వేగవంతం చేసేందుకు జిల్లా పరిపాలన కఠిన నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. కాంట్రాక్టర్లు నిర్దేశించిన సంఖ్యలో వాహనాలను అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైన ఉందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉన్న ధాన్యాన్ని తక్షణమే రైస్ మిల్లులకు తరలించే విధంగా ట్రాన్స్పోర్ట్ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. ప్రతి సెక్టార్కు సుమారు 25 ప్రత్యేక లారీలను ఏర్పాటు చేయాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లకు జిల్లా కలెక్టర్ స్పష్టమైన దిశానిర్దేశాలు జారీ చేశారు. నిల్వ గిడ్డంగులు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేలా చూడాలన్నారు. ధాన్యం నాణ్యత కాపాడే చర్యలు తీసుకోవాలన్నారు. రైస్ మిల్లులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ధాన్యాన్ని స్వీకరించి సమయానికి మిల్లింగ్ పూర్తి చేయాలన్నారు. రైతులు తమ పంటను విక్రయించిన తర్వాత చెల్లింపులు ఆలస్యం కాకుండా ఉండటానికి రవాణా వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ఈ క్రమంలో, వాహనాల కొరత కారణంగా ధాన్యం తరలింపులో జాప్యం జరిగితే సంబంధిత ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైన లారీలు ఏర్పాటు చేయడంలో విఫలమైతే, ఆయా కాంట్రాక్టర్లను బ్లాక్లిస్ట్లో చేర్చే అవకాశం ఉందన్నారు. రవణ పరంగా ఇబ్బందులు తలెత్తితే సస్పెన్షన్ చేస్తానని డీఎం సివిల్ సప్లై ను కలెక్టర్ హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. రైతులు కేంద్రాలకు వచ్చిన వెంటనే వారి ధాన్యాన్ని తక్షణమే తూకం వేసి నమోదు చేసి కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తీవ్ర ఎండల నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలన్నారు. ముఖ్యంగా త్రాగునీటి సదుపాయం, విశ్రాంతి కోసం నీడ ఏర్పాట్లు, అవసరమైన చోట తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఇటీవలి కాలంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో రైతులు పంటల విక్రయం కోసం గంటల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండాల్సి వస్తోందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో తగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా వృద్ధ రైతులు, మహిళా రైతులు తీవ్ర ఎండల కారణంగా అసౌకర్యానికి గురవుతున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో చల్లని త్రాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ఫ్యాన్లు లేదా గాలి సౌకర్యం కల్పించే చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదనంగా అవసరమైతే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే విధంగా సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని తెలిపారు. తప్పనిసరిగా ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడడం ప్రభుత్వ ప్రాధాన్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. రబి సీజన్లో అకాల వర్షాలు కురిసే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ చేసే పంట తడవకుండా అన్ని విధాలుగా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ప్రతి కొనుగోలు కేంద్రంలో గన్ని బ్యాగులు తగిన మోతాదులో నిల్వ ఉంచాలన్నారు. అవసరమైనప్పుడు వెంటనే రైతులకు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం నష్టపోకుండా ఉండేందుకు ప్రతి కేంద్రంలో తప్పనిసరిగా తార్పాలిన్ కవర్లు (తాట్పల్లిన్) సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. అవసరమైన సదుపాయాలన్నీ సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం అధికారుల ప్రధాన బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతుల పట్ల అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తేనే కొనుగోలు ప్రక్రియ విజయవంతమవుతుందని పేర్కొన్నారు. ప్రతి అధికారి తన బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని ఆదేశించారు. ఎలాంటి నిర్లక్ష్యం, ఆలస్యం చోటుచేసుకున్నా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.






## సిపిఆర్ విధానం ద్వారా మనిషి ప్రాణాలను కాపాడుదాం

**- ఎస్ఐ పి.విరాబాబు**
**-పి,హెచ్,సి ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం**

చారకొండ,ఏప్రిల్17(మనం న్యూస్): రోడ్డు ప్రమాదంలో సిపిఆర్ విధానం ద్వారా మనిషి ప్రాణాలను కాపాడవచ్చు అని ఎస్ఐ పి వీరబాబు తెలిపారు.శుక్రవారం చారకొండ మండలంలోని పోలీస్ స్టేషన్ లో చారకొండ ప్రాథమిక వైద్య కేంద్రం వైద్యులు మంజు భార్గవి, సృజన ఆధ్వర్యంలో అరైవ్ ఆలైవ్ రహదారి భద్రత కార్యక్రమంలో భాగంగా ప్రమాదానికి గురైన మనిషి ప్రాణలను రక్షించడానికి సిపిఆర్ విధానం ద్వారా ఎలా రక్షించాలి,పోలీసులకు అవగాహన కల్పించారు.ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మనిషికి గాయాలైనప్పుడు తక్షణం సిపిఆర్ విధానం ద్వారా మనిషి ప్రాణాలను కాపాడవచ్చు అని అన్నారు.కనుక వాహనదారులు తప్పనిసరిగా మితిమీరి వేగం,సీట్ బెల్ట్,హెల్మెట్,మద్యం తాగి వాహనం నడపటం వలన ప్రమాదాలకు దారి తీస్తుందని,తప్పనిసరిగా వాహనదారులు రహదారి నిబంధనలు పాటించాలని సూచించారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది,పోలీసు సిబ్బంది,విశ్వశాంతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం

**- నెమలిగుట్ట తండాలో బడిబాట కార్యక్రమం**

చారకొండ,ఏప్రిల్17(మనం న్యూస్): గ్రామాలలోని ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దామని సర్పంచ్ అమీనా అశోక్ రాథోడ్ అన్నారు.శుక్రవారం చారకొండ మండలం జే పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నెమలిగుట్ట తండా లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్య అతిథులుగా పాల్గొని తండాలో ఉపాధ్యాయులు,యువకులు విద్యార్థులతో కలిసి ఇంటింటికి తిరిగి పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో ప్రత్యేక వసతులను కల్పిస్తూ,నాణ్యమైన విద్యతోపాట ఉత్తమ ఉపాధ్యాయులను పెట్టి ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి,విద్యా ప్రాముఖ్యతను పెంచడానికి కృషి చేస్తుందని, కనుక తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపి అప్పుల పాలు కాకుండా, ప్రభుత్వ బడులోనే నాణ్యమైన విద్య ఉంటుందని గమనించి తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జంగు నాయక్, ప్రజలు మూడవ రమేష్,నరేష్,నిరంజన్,సేవియా,చరణ్,పార్వతి, ఉని,కమల,వనిత,లాలి తదితరులు పాల్గొన్నారు.





## 499రూపాయలకే 10 లక్షల ప్రమాద బీమా

**- పోస్టాఫీస్ సేవలను వినియోగించుకోండి**
**సర్పంచ్ శ్రీనివాసులు**

ఉప్పునుంతల, ఏప్రిల్ 17 (మనం న్యూస్): ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని పోస్టాఫీస్ వారు అందిస్తున్న తక్కువ ప్రీమియంతో ఉన్న ప్రమాద బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఉప్పునుంతల గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు పిలుపునిచ్చారు.శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కేవలం 499 ప్రీమియంతో 10 లక్షల ప్రమాద బీమా కల్పించడం సాధారణ ప్రజలకు ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ప్రమాదాల సమయంలో కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని వివరించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలోని హమాలి సంఘం సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, తాపీ మేస్త్రీల సంఘం సభ్యులు, ట్రాక్టర్ల యూనియన్ అసోసియేషన్ సభ్యులు, ఆటో యూనియన్ సభ్యులు, ఐటిసి కార్మికులకు పోస్టాఫీస్ అందిస్తున్న బీమా సౌకర్యాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు.పోస్టాఫీస్ అధికారులు కూడా ఈ పథకం ప్రయోజనాలు, నమోదు విధానం, అర్హతల గురించి పాల్గొన్న వారికి వివరించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ భద్రత కల్పించే ఈ పథకం ప్రతి కుటుంబానికి అవసరమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు, పోస్టాఫీస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, అంతటి శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.గ్రామస్థులు ఈ పథకంపై ఆసక్తి చూపిస్తున్నారని పేర్కొన్నారు.



## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు ఏర్పాట్లు

ఉప్పునుంతల, ఏప్రిల్ 17 (మనం న్యూస్): మండలంలోని ఉప్పరిపల్లి గ్రామంలో బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు ఏర్పాట్లు చేపట్టారు. సీఎం ప్రవాసి బొజ్జ అమరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ రేసోజ్ శ్రీనివాసాచారి కలిసి స్థలాన్ని పరిశీలించి పూజ కార్యక్రమం నిర్వహించారు.

త్వరలోనే గ్రామస్థులందరి సహకారంతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా స్థల దాతలు సంగి రెడ్డి వెంకట్ రెడ్డి, అమరేందర్ రెడ్డి విగ్రహ దాత రాజుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.అలాగే ఉప సర్పంచ్ శ్రీనివాసాచారి వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకటయ్య, లక్ష్మి, పర్వతాలు, గ్రామస్తులు భాస్కర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, వెంకటేశ్వరరావు, వెంకట్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, దాసు, శేఖర్ గౌడ్, పానుగంటి పర్వతాలు, శివరాజు, పానుగంటి ఆంజనేయులు, కడారి రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి

**- నల్ల బ్యాడ్జీలు ధరించి ఉద్యోగుల జేఏసీ నిరసన**
**డీఏలు ప్రకటించి పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్**

ఉప్పునుంతల, ఏప్రిల్ 17 (మనం న్యూస్): రాష్ట్రంలోని ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉప్పునుంతల మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు ఐక్యంగా ఆందోళనకు దిగారు.స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో ఆసుపత్రి ఎదుట నిరసన తెలిపారు. ఇదే సమయంలో ఉప్పునుంతల క్లస్టర్ రైతు వేదిక వద్ద ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం




చేపట్టారు. జేఏసీ రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు నిర్వహించిన ఈ ఆందోళనలో పాల్గొన్న ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. అనంతరం ఉప్పునుంతల తహసీల్దార్ అద్దంకి సునీత, ఎంపీడీఓ రేవత్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. అలాగే తహసీల్దార్ కార్యాలయం వద్ద కూడా ఉపాధ్యాయులు, ఉద్యోగులు నిరసన చేపట్టారు.

ప్రధాన డిమాండ్లు:

పెండింగ్లో ఉన్న డీఏలను వెంటనే ప్రకటించాలి

పీఆర్సీని జూన్ 2లోగా అమలు చేయాలి

రిటైర్ అయిన ఉద్యోగుల పెండింగ్ బిల్లులను పూర్తిగా చెల్లించాలి

ఉద్యోగులకు హెల్త్ కార్డులను తక్షణమే అమలు చేయాలి

సీపీఎస్ను రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలి

ఈ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఉప తహసీల్దార్ రమేష్ నాయక్కు అందజేశారు.ఈ కార్యక్రమంలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజస్వ ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి, వైద్య అధికారిణి డాక్టర్ స్వప్న, తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గణేష్, ఉప తహసీల్దార్ రమేష్ నాయక్, ఫార్మసిస్ట్ కుమారాచారి, రెవెన్యూ సిబ్బంది బాలాం నాయక్, అబ్రహార్, రామకృష్ణతో పాటు ఉపాధ్యాయులు, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో మరింత తీవ్ర ఆందోళనలు చేపడతామని జేఏసీ నాయకులు హెచ్చరించారు.

## ప్రాణాలను కాపాడే గోల్డెన్ అవర్ ఆగిన గుండెకు జీవనదాయకం సీపీఆర్

**ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్ఐ వెంకటరెడ్డి**
**సీపీఆర్ను ప్రత్యక్ష ప్రదర్శనతో ఆకట్టుకున్న డాక్టర్ స్వప్న**
**కొనసాగుతున్న అరైవ్-అలైవ్ కార్యక్రమం**





ఉప్పునుంతల, ఏప్రిల్ 17 (మనం న్యూస్): రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రతి క్షణం విలువైనదని, ముఖ్యంగా 'గోల్డెన్ అవర్'లో తీసుకునే చర్యలే ప్రాణాలను కాపాడగలవని ఎస్ఐ వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు చేపట్టిన అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉప్పునుంతల మండల కేంద్రంలోని రైతు వేదికలో విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన వెంటనే మొదటి ఒక గంటను 'గోల్డెన్ అవర్'గా పరిగణిస్తారని, ఈ సమయంలో సరైన చికిత్స అందితే ప్రాణాపాయంలో ఉన్న బాధితులను రక్షించే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని వివరించారు. ముఖ్యంగా గుండె ఆగిపోయిన సందర్భాల్లో సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీససిటేషన్) చేయడం ద్వారా బాధితునికి తిరిగి ప్రాణం పోయవచ్చని చెప్పారు.

కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ స్వప్న సీపీఆర్ చేసే విధానాన్ని ప్రత్యక్ష ప్రదర్శనతో వివరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె చూపించిన ప్రాక్టికల్ డెమో ద్వారా అక్కడికి వచ్చిన ప్రజలు సీపీఆర్ పద్ధతిపై స్పష్టమైన అవగాహన పొందారు. అత్యవసర పరిస్థితుల్లో భయపడకుండా, ధైర్యంగా స్పందించి ప్రాథమిక చికిత్స అందించడం ఎంత ముఖ్యమో ఆమె వివరించారు.

అదేవిధంగా, ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత కీలకమని ఎస్ఐ పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి, అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ వంటి అలవాట్లు ప్రమాదాలకు కారణమవుతాయని హెచ్చరించారు. హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం ప్రాణాలను కాపాడే రక్షణ కవచాలుగా పనిచేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సునీత, ఎంపీడీవో రేవంత్ రెడ్డి, వైద్యాధికారులు స్వప్న, గ్రామ సర్పంచ్ చింతగాల శ్రీనివాసులు, నాయకులు కట్ట అనంతరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శేఖర్ గౌడ్, వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.ప్రజల్లో చైతన్యం నింపిన ఈ అవగాహన సదస్సు స్థానికంగా మంచి స్పందనను రాబట్టింది. రోడ్డు భద్రతపై మరింత అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని పలువురు అభిప్రాయపడ్డారు.

## హజ్ యాత్రకు బయలుదేరుతున్న అబూబక్కర్‌కు ఘనంగా సన్మానం

వనపర్తి, ఏప్రిల్ 17 (మనం న్యూస్): హజ్ యాత్రకు వెళుతున్న అబూబకర్ ను శుక్రవారం స్థానిక అక్సా మస్జిద్ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమం భక్తి, ఆనందం, ఆప్యాయతల నడుమ వైభవంగా జరిగింది.

హజ్ యాత్ర ప్రతి ముస్లింకు జీవితంలో అత్యంత పవిత్రమైన ఆధ్యాత్మిక ప్రయాణంగా భావించబడుతుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, సమాజానికి సేవలందిస్తున్న ప్రముఖ విద్యావేత్త అబూబక్కర్ ను గౌరవించడం విశేషంగా నిలిచింది. కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆయనకు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సన్మాన కార్యక్రమంలో కమిటీ సభ్యులు షేక్ జానీ, మక్సూద్, బురాన్, సయ్యద్ జమీల్, ఎర్షాద్, రహీం, గౌస్, జహీర్ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ అబూబక్కర్



విద్యా రంగంలో చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసి ఆరోగ్యంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. హజ్ యాత్రకు వెళ్లే ప్రతి యాత్రికుడికి ఇది ఒక ఆధ్యాత్మిక పునర్జన్మగా భావిస్తారని, సమాజం వారి కోసం ప్రార్థనలు చేస్తుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మొత్తం మీద ఈ సన్మాన కార్యక్రమం భక్తి భావంతో పాటు సామాజిక ఐక్యతను ప్రతిబింబిస్తూ, ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంచింది.

# ఈ అభ్యాస్ ఒలంపియాడ్లో మదర్స్ ల్యాప్ విద్యార్థుల సత్తా

**రాష్ట్రస్థాయిలో అగ్రస్థానాలు**
**ప్రతి తరగతి నుంచి టాప్ ర్యాంకులు -**
**హైదరాబాద్లో ఘన సన్మానం**




వనపర్తి, ఏప్రిల్ 17 (మనం న్యూస్ ): జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ అభ్యాస్ ఇంటర్ స్టేట్ ఒలంపియాడ్-2026 పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో అగ్రగాములుగా నిలిచారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు దాదాపు అన్ని తరగతుల నుంచి స్టేట్ లెవెల్లో మొదటి, రెండో, మూడో ర్యాంకులను సాధించి పాఠశాల ప్రతిష్టను మరింత పెంచారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఫలితంగా ఈ విజయగాథ సాధ్యమైందని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి.

ఇటీవల హైదరాబాద్లో నిర్వహించిన పురస్కారాల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఈ అభ్యాస్ డైరెక్టర్ డాక్టర్ పని పవన్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు. విద్యార్థుల ప్రతిభను కొనియాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ముబీన్ మాట్లాడుతూ, విద్యార్థులు సాధించిన ఈ విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుంటే ఎలాంటి లక్ష్యమైనా సాధ్యమని విద్యార్థులు నిరూపించారని అన్నారు. ఉపాధ్యాయుల నిరంతర శ్రద్ధ, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు సాధించిన అద్భుత విజయంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. విజేతలకు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయంతో మదర్స్ ల్యాప్ పాఠశాల జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందింది.



## అత్యవసరమైతనే గ్రామ ప్రజలు బయటికి వెళ్ళలి

**- సర్పంచ్ శంకర్ ముదిరాజ్**

చారకొండ,ఏప్రిల్17(మనం న్యూస్): గ్రామ ప్రజలు అత్యవసరమైతేనే తప్ప బయటకి వెళ్లాలని,ఒకవేళ వెళ్లిన గొడుగు, వాతావరణం చల్లబడిన తర్వాతనే వెళ్లాలని గ్రామ ప్రజలకు సూచించారు.శుక్రవారం సర్పంచ్ పత్రిక ప్రకటనలో తెలుపుతూ ఏప్రిల్ 19 నుండి మే 31 వరకు,ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎవరూ బయటకు (ప్రత్యేకంగా బహిరంగ ప్రదేశాలకు) వెళ్లకూడదు.ఎందుకంటే ఉష్ణోగ్రత 45ఓఇ నుండి 55ఓఇ వరకు పెరగవచ్చని వాతావరణ శాఖ తెలియపరిచింది.భూమి మీద నేరుగా70% అతినీలలోహిత సూర్య కిరణాలు ప్రవర్శిస్తున్నాయి.ఎవరికైనా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా అకస్మాత్తుగా అస్వస్థత కలిగితే వెంటనే డాక్టర్ను సంప్రదించండి.గాలి సరిగా వచ్చేలా గదుల తలుపులు తెరిచి ఉంచండి.మొబైల్ వాడకం తగ్గించండి,అధిక వేడి కారణంగా మొబైల్ పేలే ప్రమాదం ఉంది.జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. జాగ్రత్తలు:పెరుగు,మజ్జిగ,నిమ్మ పండు రసం వంటి చల్లని పానీయాలను ఎక్కువగా తీసుకోవాలని ప్రజలకు తెలియపరిచారు.

## రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలి

**జిల్లా ఆర్ అండ్ బి డివిజనల్**
**ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్**
**రోడ్డు పనుల పరిశీలన**

ఉప్పునుంతల, ఏప్రిల్ 17 (మనం న్యూస్): మండల కేంద్రమైన ఉప్పునుంతల నుంచి కంసాని పల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులను రోడ్లు భవనాల శాఖ నాగర్ కర్నూల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ శుక్రవారం పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించిన ఆయన, నాణ్యత ప్రమాణాలకు లోటు లేకుండా, వేగవంతంగా పనులను పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా ఈఈ శ్రీధర్ మాట్లాడుతూ, ప్రజల రాకపోకలకు అత్యంత కీలకమైన ఈ మార్గాన్ని సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.ఇక ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో నిర్మిస్తున్న రోడ్డు పనులు పూర్తయిన తర్వాత, అది జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ పనులు పూర్తికాగానే ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గి, ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలనే ఉద్దేశంతో సంబంధిత కాంట్రాక్టర్కు ప్రత్యేక సూచనలు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రతి దశలో పర్యవేక్షణ కొనసాగుతుందని వెల్లడించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో అచ్చంపేట డివిజన్ డిప్యూటీ ఇంజనీర్ జలంధర్, గ్రామ సర్పంచ్ చింతగాళ్ల శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ ఇంచార్జి అంతటి శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆర్ బి శాఖ సిబ్బంది కూడా హాజరై పనుల పురోగతిపై వివరాలు అందించారు. మొత్తానికి, ఈ రోడ్డు విస్తరణ పనులు పూర్తి అయితే ఉప్పునుంతల ప్రాంతంలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడి, అభివృద్ధికి కొత్త దారులు తెరుచుకుంటాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.





## సి.పీ.,ఎస్ ను రద్దుచేసి ఓ.పి.,ఎస్ పునరుద్ధరించాలి

**- తెలంగాణ ఎంప్లాయిస్**
**జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్**
**- తాసిల్దార్ ఉమ కు వినతి పత్రం**

చారకొండ,ఏప్రిల్17(మనం న్యూస్): ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలిక పెండింగ్ లో ఉన్న సమస్యలను, సిపిఎస్ను రద్దు చసి ఓ పి ఎస్ పునరుద్ధరించాలి అని తెలంగాణ ఎంప్లాయిస్ జైంట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేస్తుంది.చారకొండ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో టీజీ ఈ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి పిలుపుమేరకు,రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలిక పెండింగ్ లో ఉన్న సమస్యలను, న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం తాసిల్దార్ ఉమ కు వినతి పత్రం అందజేసిన చారకొండ మండల టీజీఈజెసి ఉద్యోగులు.ప్రభుత్వానికి డిమాండ్లు...జూన్ 2 వరకు పిఆర్సి అమలు చేయాలి,రిటైర్ అయిన ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న బిల్లులు పూర్తి చేయాలి.ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ తక్షణమే అమలుపరుస్తూ హెల్త్ కార్డులు జారీ చేయాలి. సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ధానాన్నిపునరుద్ధరించాలి.అదేవిధంగా పెండింగ్ లో ఉన్న డిఏ లను విడుదల చేయాలి.గత ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి.ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చెప్పటాలి. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక చేపట్టాలని డిమాండ్ కూడిన వినికి పత్రాన్ని తాసిల్దార్ కు అందజేశారు.వినతి పత్రం అందించిన వారిలో ఆర్ ఐ సుజాత,శంకర్,జిపిఓ ఆంజనేయులు,శివకృష్ణ,రెవిన్యూ ఉద్యోగులు,ఉపాధ్యాయులు వివిధ గ్రామాల జిపిఓ లు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## చారకొండ మేకల,గొర్రెల సంత రామపురం రోడ్డుకు మార్పు



చారకొండ, ఏప్రిల్ 17 (మనం న్యూస్): చారకొండ మండల కేంద్రంలో ప్రతి శనివారం నిర్వహించు మేకల,గొర్రెల సంత రామాపురం రోడ్డుకు మార్చబడిందని పంచాయతీ కార్యదర్శి సురేష్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. వ్యాపారస్తులు, గొర్రెల,మేకల కాపలాదారులు తమ గొర్రెలు,మేకలను మార్చబడిన రామపురం రోడ్డుకు తీసుకువచ్చి సంతను విజయవంతం చేయాలని కోరారు

# మంజూరైన ప్రతి ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిగా పూర్తి చేయాలి

**– నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్....**

ఉమ్మడి మహబూబ్ నగర్ ఏప్రిల్ 17 (మనం బ్యూరో): శుక్రవారం నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో కలెక్టర్ పర్యటించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల్లో ఏలాంటి ఆలస్యం లేకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. నిర్మాణ దశలో ఉన్న గృహాల నాణ్యత, వేగం, లబ్ధిదారుల అవసరాల తీరు తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు.

కలెక్టర్ ఇంటి నిర్మాణ పనులను స్వయంగా పరిశీలిస్తూ, పనుల నాణ్యత ప్రమాణాలు ఎలా ఉన్నాయో గృహ నిర్మాణదారుల లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఎక్కడైనా లోపాలు కనిపిస్తే తక్షణమే సరిచేయాలన్నారు. భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ....., రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ముఖ్యంగా గృహనిర్మాణ పథకాల ద్వారా అర్హులైన పేదలకు సొంత ఇల్లు కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్యం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించలన్నారు. ప్రతి లబ్ధిదారుడికి నాణ్యమైన గృహం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటివరకు పూర్తి చేసిన ఇళ్ల సంఖ్య, నిర్మాణంలో ఉన్న ఇళ్లు, ఇంకా ప్రారంభం కాని ఇళ్ల వివరాలను సమీక్షించలన్నారు. పనులు నెమ్మదిగా ఉన్న చోట వేగం పెంచాలని



సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. లబ్ధిదారులతో నిరంతరం సంప్రదింపులు జరిపి పనులను సమయానికి పూర్తి చేయాలన్నారు. పనుల పర్యవేక్షణను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి దశలో బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. అలాగే పనుల పురోగతిపై మున్సిపల్ స్థాయిలో నిరంతర పర్యవేక్షణ వ్యవస్థ ఉండాలన్నారు. ప్రతి దశలో రికార్డులు సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సిబ్బంది మధ్య సమన్వయం లోపించకుండా అన్ని శాఖలు కలిసి పనిచేయాలన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులు సాగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో

జిల్లా కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, హౌసింగ్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జూపల్లి అంగన్వాడిలో పోషణ-పక్షం

చారకొండ,ఏప్రిల్17(మనం న్యూస్): అంగన్వాడి కేంద్రాల ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోషక పక్షం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.ఈ కార్యక్రమానికి సర్పంచ్ అనూష జగపతి,ఉప సర్పంచ్ పాల్గొన్నారు.శుక్రవారం జూపల్లి గ్రామం అంగన్వాడి కేంద్రం1లో గర్భిణీలు,బాలింతలు,చిన్నారులలో పోషకాహార లోపం నివారించి, సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో పోషకాహార లోపం ఉన్న చిన్నారులను,బలాంతలను గుర్తించారు. కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు కృష్ణమ్మ, నారాయణమ్మ, సుధామణి,ఆశా కార్యకర్తలు,అంగన్వాడి ఆయాలు,బాలింతలు, చిన్నారులు,గర్భిణీలు పాల్గొన్నారు.

## అరుణాచలంలో గిరి ప్రదక్షణ చేసే స్థలాల్లో ఉన్న సాధువులకు అన్నదానం కాంగ్రెస్ నాయకుడు సుంకరి బాలరాజ్





అచ్చంపేట ఏప్రిల్ 17 (మనం న్యూస్): అచ్చంపేట పట్టణానికి చెందిన సాయి నగర్ కాలనీవాసులు కాంగ్రెస్ నాయకులు సుంకరి బాలరాజు ప్రతి ఏటా అరుణాచలం క్షేత్రంలో స్వామివారిని దైవ దర్శనం చేసుకుని అరుణాచలం గిరిప్రదక్షిణ చేస్తూనే అదే విధంగా అరుణాచలంలో గిరిప్రదక్షిణ చుట్టూ ఉండే సాధువులకు ప్రతి ఏటా 100 నుండి 120 మంది సాధువులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సాధువులు ఈ కార్యక్రమంలో సంతృప్తిగా భోజనం చేసి ఆనందాన్ని వ్యక్తపరచడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బాలరాజు మాట్లాడుతూ.. నేను ప్రతి సంవత్సరము శివరాత్రి సందర్భంగా అనేకమంది శ్రీశైలం దర్శనానికి పాదయాత్రగా వెళ్లే స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తద్వారా తనకు ఎంతో సంతృప్తి చెందుతుందని అదేవిధంగా ఎలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా ఎంతో ఆనందంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుంకరి లింగం, మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నల్లబ్యాడ్జీలతో నిరసన

**చందాపూర్ జడ్.పి.హెచ్.ఎస్లో ఉపాధ్యాయుల ఆందోళన**

వనపర్తి, ఏప్రిల్ 17 మనం న్యూస్: ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టి జీ ఈ జె ఏ సి పిలుపుమేరకు వనపర్తి మండలం చందాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు శుక్రవారం నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలపై నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, పెండింగ్లో ఉన్న వివిధ సేవా సంబంధిత సమస్యలు, పదోన్నతులు, బదిలీలు, వేతన సమస్యలు తదితర అంశాలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. లేకపోతే భవిష్యత్తులో మరింత ఉధృతంగా ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఈ నిరసన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. విష్ణువర్ధన్ రావు, కే. బొజ్జిబాబు, ఉపాధ్యాయులు వై. విష్ణువర్ధన్, పి. మంజుల, కాత్యాయని, విజయ తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేయడం ద్వారా సమస్యల తీవ్రతను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.

## జనగణన శిక్షణలో అలసత్వానికి తావులేదు

**కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి, ఏప్రిల్ 17 (మనం న్యూస్): జనగణన ప్రక్రియలో పాల్గొనే ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు పకడ్బందీగా శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

హౌస్ లిస్టింగ్ బ్లాక్ (హెచ్ఎల్బీ) రూపకల్పనలో ఒక్క ఇల్లు కూడా మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా మున్సిపాలిటీ శివారులోని డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కాలనీలను తప్పనిసరిగా హెచ్ఎల్బీ పరిధిలో చేర్చాలని సూచించారు. నేటి రాత్రి కల్లా డిమార్కేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించారు.

ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు శనివారం నుంచి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించాలని పేర్కొన్నారు. శిక్షణకు హాజరయ్యే ప్రతి ఒక్కరికీ అవసరమైన సామాగ్రి అందజేయడంతో పాటు హాజరు నమోదు చేసి సీఎమ్మెస్ పోర్టల్లో అప్లోడ్ చేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాల కోసం ప్రొజెక్టర్, స్పీకర్, భోజనం తదితర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.

ఈ శిక్షణలో చార్జ్ ఆఫీసర్లు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు తప్పనిసరిగా పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు సరైన శిక్షణ ఇస్తేనే క్షేత్రస్థాయిలో సమగ్రంగా సర్వే నిర్వహించగలరని పేర్కొన్నారు.

సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్, సిపిఓ హరికృష్ణ, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డీఎల్పీ రఘునాథ్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, ఎంపీడీవోలు హాజరయ్యారు.



# త్యాగాలతో ఏర్పాటు అయిన తెలంగాణను పాకిస్తాన్‌తో పోల్చడం సిగ్గుచేటు

**బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు- జంగిలి యాదగిరి.**

వెల్దండ ఏప్రిల్ 17 (మనం న్యూస్) చారిత్రక పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కేంద్రంలోని బిజెపి పార్టీ గురువారం నిండు పార్లమెంటు సభలో అవమానపరిచింది అని వెల్దండ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి అన్నారు.బిజెపి పార్టీకి చెందిన లోక్ సభ సభ్యులు తేజస్వి సూర్య తెలంగాణ ఏర్పాటు ను

పాకిస్తాన్ దేశ విభజనతో పోల్చడం తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరచడమే అవుతుంది. తెలంగాణ ఎంతోమంది అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడింది. అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దీర్ఘ పోరాటం చేయడం వల్ల సిద్ధించిందని చెప్పవచ్చు. తెలంగాణ కంటే ముందు బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన చత్తీస్ గడ్, ఝార్ఖండ్, ఉత్తర్ఖండ్ రాష్ట్రాల ఏర్పాటు పద్ధతి వేరు. తెలంగాణ ఏర్పాటు చారిత్రక పరిణామం వేరు అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వెనుక ఎంతోమంది ఆత్మ బలిదానాలు,త్యాగము, కృషి, పోరాటాలు ఉన్నాయి. ముఖ్యంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సుదీర్ఘమైన పోరాటం, పట్టుదల ఉన్నది. అసాధ్యమని విషయాన్ని సాధ్యం చేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాలు తెలంగాణ ప్రజలకు అంకితం చేసి, తొమ్మిదినార సంవత్సరాల తన పాలనలో ఎంతో అభివృద్ధిని చేసి చూపించారు. పల్లె నుంచి పట్నం వరకు తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని,



అభివృద్ధిని నిలబెట్టిన గొప్ప వ్యక్తి కేసీఆర్. అలాంటి తెలంగాణను బిజెపి పార్టీ మొదటినుంచి తెలంగాణ మీద కుట్రలతో కుతంత్రాలతో వ్యవహరిస్తూ తన అక్కసు ను వెల్లగకుతూ వస్తున్నది. ఇలాంటి పరిణామాలు మళ్లీ పునరావతం అయితే తెలంగాణ ప్రజలు బిజెపికి సరైన సమయంలో బుద్ధి చెప్తారని హెచ్చరిస్తు వెంటనే యావత్ 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎంపీ తేజ్విసి సూర్య క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం₹రిత్రక పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర అవతరణ తీరును కేంద్రంలోని బిజెపి పార్టీ గురువారం నిండు పార్లమెంటు సభలో అవమానపరిచింది అని వెల్దండ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి అన్నారు.బిజెపి పార్టీకి చెందిన లోక్ సభ సభ్యులు తేజస్వి సూర్య తెలంగాణ ఏర్పాటు ను

పాకిస్తాన్ దేశ విభజనతో పోల్చడం తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరచడమే అవుతుంది అని మండిపడ్డారు. తెలంగాణ ఎంతోమంది అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడింది. అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సుదీర్ఘ పోరాటం చేయడం వల్ల సిద్ధించిందని చెప్పవచ్చు. తెలంగాణ కంటే ముందు బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన చత్తీస్ గడ్, ఝార్ఖండ్, ఉత్తర్ఖండ్ రాష్ట్రాల ఏర్పాటు పద్ధతి వేరు. తెలంగాణ ఏర్పాటు చారిత్రక పరిణామం వేరు అని తెలిపారు . తెలంగాణ రాష్ట్ర అవతరణ వెనుక ఎంతోమంది ఆత్మ బలిదానాలు,త్యాగము, కృషి, పోరాటాలు ఉన్నాయి. ముఖ్యంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సుదీర్ఘమైన పోరాటం, పట్టుదల ఉన్నది అని తెలిపారు. అసాధ్యమైన విషయాన్ని సుసాధ్యం చేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ప్రజలకు అంకితం చేసి, తొమ్మిదినార సంవత్సరాల తన పాలనలో ఎంతో అభివృద్ధిని చేసి చూపించారు. పల్లె నుంచి పట్నం వరకు తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని, అభివృద్ధిని నిలబెట్టిన గొప్ప వ్యక్తి కేసీఆర్. అలాంటి తెలంగాణను బిజెపి పార్టీ మొదటినుంచి కుట్రలతో, కుతంత్రాలతో వ్యవహరిస్తూ తన అక్కసు ను వెల్లగకుతూ వస్తున్నది. ఇలాంటి పరిణామాలు మళ్లీ పునరావతం అయితే తెలంగాణ ప్రజలు బిజెపికి సరైన సమయంలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు. వెంటనే యావత్ 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎంపీ తేజ్విసి సూర్య క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయంతో ప్రజల అవస్థలు!

ఉప్పునుంతల, ఏప్రిల్ 17 (మనం న్యూస్): మండల కేంద్రంలో తరచూ జరుగుతున్న విద్యుత్ సరఫరా అంతరాయం కారణంగా వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవి కాలం ఉద్ధృతంగా కొనసాగుతున్న నేపథ్యంలో చీటికిమాటికి కరెంటు వస్తూ పోవడం ప్రజలను ఆగ్రహానికి గురి చేస్తోంది.

పగటి వేళల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ప్రజలు బయటకు వెళ్లలేక ఇండ్లలోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమయంలో ఫ్యాన్లు, ఫ్రిజ్లు, కూలర్లు, ఏసీలు వంటి విద్యుత్ పరికరాలపై ఆధారపడుతున్న ప్రజలకు కరెంటు కోతలు మరింత ఇబ్బందికరంగా మారాయి. విద్యుత్ లేకపోవడంతో ఇంట్లో ఉండలేక, బయటకు వెళ్లలేక ప్రజలుసతమతమవుతున్నారు

ఇక సమస్యలపై స్పందించాల్సిన అధికారులు అందుబాటులో లేకపోవడం ప్రజల ఆవేదనను మరింత పెంచుతోంది. ఫిర్యాదులు చేసినా సరైన స్పందన లేకపోవడంతో విద్యుత్ వినియోగదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సరఫరా వ్యవస్థలో లోపాల వల్లే ఈ తరహా అంతరాయాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రస్తుతం వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండటం అత్యంత అవసరం. ప్రజల ప్రాథమిక అవసరంగా మారిన విద్యుత్ సరఫరా విషయంలో అధికారులు స్పష్టతనివ్వాల్సిన అవసరం ఉందని పలువురు అంటున్నారు

ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, నిరంతర విద్యుత్ సరఫరా కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యుత్ అంతరాయంపై సంబంధిత శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకొని ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే ప్రజల ఆగ్రహం మరింత పెరిగే అవకాశముంది.

విద్యుత్ సరఫరా లో ఏర్పడుతున్న అంతరాయాలను గుర్తించి వాటిని సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని విద్యుత్ శాఖ అధికారి తెలిపారు. విద్యుత్ అధిక వినియోగం వల్ల తరచూ ఇలాంటి సమస్యలు వస్తున్నాయని ఇలాంటివి పునారావృతం కాకుండా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని తెలిపారు

# దాహంతో 19వ వార్డు విల విల

వనపర్తి, ఏప్రిల్ 17 (మనం న్యూస్): వనపర్తి పట్టణ కేంద్రంలోని 19వ వార్డులో తాగునీటి సమస్య తీవ్రంగా మారింది. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు దాహంతో అలమటిస్తున్నా, మున్సిపాలిటీ



అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వార్డులో ఉన్న వన్ హెచ్పీ మోటార్ సుమారు 20 రోజుల క్రితం చెడిపోవడంతో నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది.

ఈ సమస్యను స్థానికులు వార్డు కౌన్సిలర్ సూగూరు మురళి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన ద్వారా మున్సిపాలిటీ అధికారులకు కూడా ఫిర్యాదు అందింది. సమస్య పరిష్కారం కోసం ఇప్పటికే అప్లికేషన్ ఇచ్చినప్పటికీ, 'ఈరోజు రేపు' అంటూ కాలం గడుపుతున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలు, నీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. వెంటనే మోటార్ను మరమ్మతు చేసి నీటి సరఫరా పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను తక్షణమే పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



# వటవర్లపల్లిలో ఎక్సైజ్ పోలీసుల మెరుపు దాడి

**- 900 కిలోల నల్ల బెల్లం స్వాధీనం**

అచ్చంపేట ఏప్రిల్ 17(మనం న్యూస్): అచ్చంపేట ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు, అమ్రాబాద్ మండలం వటవర్ల పల్లి గ్రామంలో ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భారీగా నిల్వ ఉంచిన నల్ల బెల్లాన్ని పోలీసులు గుర్తించారు.

ఎక్సైజ్ ఎస్ఐ సతీష్ మరియు వారి సిబ్బంది (హెడ్ కానిస్టేబుల్ బాలయ్య, కానిస్టేబుళ్లు అంజలియ్య, బాలస్వామి) ఈ దాడుల్లో పాల్గొన్నారు. గ్రామంలోని ఒక నిల్వ కేంద్రంపై దాడి చేయగా, 30 బ్యాగుల నల్ల బెల్లం లభ్యమైంది. ఒక్కో బ్యాగులో 30 కిలోల చొప్పున మొత్తం 900 కిలోల నల్ల బెల్లాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సాధారణంగా నాటు సారా తయారీకి ఈ నల్ల బెల్లాన్ని వినియోగిస్తుంటారు. ఈ అక్రమ నిల్వలకు బాధ్యుడైన నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడని అధికారులు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని, త్వరలోనే అతడిని పట్టుకుంటామని ఎక్సైజ్ పోలీసులు వెల్లడించారు. అక్రమంగా నల్ల బెల్లం రవాణా చేసినా, నిల్వ ఉంచినా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నదాన కార్యక్రమం

ఉమ్మడి మహబూబ్ నగర్ ఏప్రిల్ 17 (మనం బ్యూరో): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కు చెందిన బూర్గుల నరసింహారావు నేతృత్వంలో 2014 నుండి ప్రతి నెలలో ఒకరోజు రోగులకు ప్రభుత్వ స ఆసుపత్రిలో అన్నదనా పంపిణీ కార్యక్రమం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దత్త జయంతి, కార్తీక పౌర్ణమి, అమావాస్య, పౌర్ణమి ప్రత్యేక రోజులలో తప్పనిసరిగా నెలలో ఏదైనా ఒక రోజు 150 మందికి రోగులకు అన్నప్రసాదం, స్వీట్లు, పండ్లు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈరోజు చైత్ర అమావాస్య పురస్కరించుకొని శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో అన్న ప్రసాద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తులసి శర్మ ,హర్ష, నందు, హెల్ప్ డెస్క్ఇంచార్జ్ టి.యాదగిరిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# అస్తమించిన భాస్కరుడు



చారకొండ, ఏప్రిల్ 17 (మనం న్యూస్): గోకారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అంతిరెడ్డి భాస్కర్ రెడ్డి శుక్రవారం గుండెపోటు తో మరణించారు.అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.మరణ వార్త విన్న గోకారం ప్రజలు,తదితర రాజకీయ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించి ఒకసారి గ్రామానికి సర్పంచ్ గా గ్రామాభివృద్ధికి మరెన్నో సేవలందించారు.పెద్దమనిషిగా అందరిని కలుపుకుపోయే మనసున్న(గుణం) మహారాజుగా పేరొందిన భాస్కర్ రెడ్డి మరణం గోకారం గ్రామం శోక సముద్రంలో కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు.

## సురక్ష పీపుల్స్ హాస్పిటల్లో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం

- ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రోగికి అండగా నిలిచిన డాక్టర్ చైతన్య
- నాలుగు గంటల పాటు క్లిష్ట ఆపరేషన్
- వైద్య బృందం ప్రతిభకు ప్రశంసలు



అచ్చంపేట ఏప్రిల్ 17, (మనం న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేట పట్టణంలోని సురక్ష పీపుల్స్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ చైతన్య మరోసారి తమ నైపుణ్యాన్ని నిరూపించారు. ప్రాణాపాయ పరిస్థితుల్లో ఆస్పత్రిలో చేరిన ఓ మహిళకు అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి ఆమెకు పునర్జన్మను ప్రసాదించారు. పులిజాల గ్రామానికి చెందిన పంగ యాదమ్మ (55) గత మూడు రోజులుగా తీవ్రమైన కడుపు నొప్పి, రక్తస్రావంతో బాధపడుతూ ఆస్పత్రిలో చేరింది. ఆమెను పరిశీలించిన డాక్టర్ చైతన్య పలు పరీక్షలు నిర్వహించగా గర్భాశయంలో క్యాన్సర్ గడ్డ ఏర్పడి, అది చుట్టుపక్కల గ్రంథులకు కూడా వ్యాపించినట్లు గుర్తించారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో సాధారణంగా హైదరాబాద్ వంటి పెద్ద నగరాల్లోనే శస్త్రచికిత్స చేయించుకోవాలని సూచిస్తారని వైద్యులు తెలిపారు. అయితే ఆర్థిక ఇబ్బందుల కారణంగా రోగి కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లలేమని చెప్పడంతో, స్థానికంగానే చికిత్స చేయాలని డాక్టర్ చైతన్య ముందుకు వచ్చారు. హైదరాబాద్ నిపుణుల సహకారంతో ఆపరేషన్ ఈ నేపథ్యంలో హైదరాబాద్కు చెందిన సర్జికల్ ఆంకాలజిస్టులు డాక్టర్ అశ్విన్ పండిట్, డాక్టర్ శృతి, అనస్తీషియా నిపుణుడు డాక్టర్ వెంకట్ రెడ్డి సహకారంతో గురువారం సాయంత్రం 6:45 గంటల నుంచి రాత్రి 10:45 గంటల వరకు సుమారు నాలుగు గంటల పాటు శస్త్రచికిత్స నిర్వహించారు. డాక్టర్ మైతన్య ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆపరేషన్లో గర్భాశయంతో పాటు దాని చుట్టూ ఉన్న క్యాన్సర్ గడ్డలను పూర్తిగా తొలగించారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యం మెరుగుపడుతూ కోలుకుంటోంది.

### వైద్యుల సేవలకు అభినందనలు

ఇంత క్లిష్టమైన శస్త్రచికిత్సను స్థానికంగా విజయవంతంగా నిర్వహించడం పట్ల ప్రజలు, రోగి కుటుంబ సభ్యులు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆపరేషన్లో బాలాజీ, బాలరాజు, రాజు, జ్ఞానేశ్వరి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# మలక్ పేట్ యశోద ఆసుపత్రిలో అరుదైన వైద్యం

అత్యాధునిక హియరింగ్ ఇంప్లాంట్తో బాలికకు వినికిడి పునరుద్ధరణ...




కల్వకుర్తి ఏప్రిల్17(మనం న్యూస్): మలక్ పేట్ యశోద ఆసుపత్రి వైద్యులు అరుదైన ఘనత సాధించారు. వినికిడి లోపం ఉన్న ఎనిమిది సంవత్సరాల బాలికకు శస్త్ర చికిత్స ద్వారా వినికిడి పునరుద్ధరణ చేశారు. శస్త్ర చికిత్సకు సంబంధించి డాక్టర్ రఘుకుమార్ ఎస్సీహెచ్ కల్వకుర్తిలోని యుటిఎఫ్ భవన్లో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. పిల్లల్లో వినికిడి లోపం సమయానికి గుర్తించకపోతే మాటల అభివృద్ధి, చదువు, సామాజిక ప్రవర్తనపై తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మైక్రోటియా వంటి పరిస్థితుల్లో బయటి చెవి సరిగా అభివృద్ధి చెందకపోవడం వల్ల వినికిడి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితిలో, కల్వకుర్తికి చెందిన 8 ఏళ్ల బాలికకు మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో డా. రఘు కుమార్ ఆధ్వర్యంలోని వైద్య బృందం అత్యాధునిక బోన్ కన్డక్షన్ హియరింగ్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. కుడి చెవిలో మైక్రోటియా కారణంగా వినికిడి లోపంతో బాధపడుతున్న బాలికకు ఈ శస్త్రచికిత్స ద్వారా వినికిడి పునరుద్ధరణకు మార్గం సుగమమైందన్నారు. గుండె ఆపకుండా చేసే బైపాస్ల తరహాలోనే, ఈ మినిమల్లీ ఇన్వేసివ్ విధానంలో శబ్ద తరంగాలను నేరుగా అంతర్గత చెవికి చేరేలా చేసి, బయటి చెవి లోపాన్ని అధిగమించేలా వైద్యులు చికిత్స అందించారు. శస్త్రచికిత్స అనంతరం బాలికను ఐసీయూ పర్యవేక్షణలో ఉంచి, దశలవారీగా కోలుకునేలా చేశారు. కొద్ది రోజుల్లోనే బాలిక ఆరోగ్యం మెరుగుపడి స్థిర స్థితికి చేరుకుందనీ చెప్పారు. సమయానికి చికిత్స, ఆధునిక సాంకేతికత, నిపుణుల సమన్వయం వల్ల ఇలాంటి పిల్లల వినికిడి సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించవచ్చని యశోదా ఆసుపత్రి వైద్యబృందం తెలిపింది. క్లిష్టతరమైన ఇ.ఎన్.టి వ్యాధుల చికిత్సలో తమ ఆసుపత్రి అత్యాధునిక సదుపాయాలతో ముందంజలో ఉందని యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర ఈ సందర్భంగా తెలిపారు.

# నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు జనగణనపై శిక్షణా తరగతులు

- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.....




ఉమ్మడి మహబూబ్ నగర్ ఏప్రిల్ 17 (మనం బ్యూరో): నాగర్కర్నూల్ జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్న జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు మొదటి విడతలో మండల స్థాయి శిక్షణ కార్యక్రమాలను ఏప్రిల్ 18వ. తేదీ నుంచి మే 5వ. తేదీ వరకు నిర్వహించనున్నట్లు శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.

ఈ మేరకు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.......

జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు ఈ శిక్షణ కార్యక్రమాల్లో ప్రత్యేక మార్గదర్శకత్వం అందించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలోని 9 మండలాలు 4 మున్సిపాలిటీల్లో శిక్షణ తరగతులు జరగనున్నట్లు తెలిపారు. బిజినపల్లి, తాడూరు, నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ, చారకొండ, కల్వకుర్తి మున్సిపాలిటీ కల్వకుర్తి మండలం , అచ్చంపేట మున్సిపాలిటీ అచ్చంపేట మండలం, అచ్చంపేట, అమ్రాబాద్, బల్మూరు మండలాల్లోని జనగణన సిబ్బందికి శిక్షణ తరగతులు అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జనగణన ప్రక్రియలో ప్రతి దశలో అనుసరించాల్సిన విధానాలు, గృహాల వారీగా సమాచార సేకరణ పద్ధతులు, డేటా నమోదు విధానం, అలాగే ఆధునిక సాంకేతిక పరికరాల వినియోగంపై వారికి సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి వ్యక్తి, కుటుంబానికి సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం ద్వారా ప్రభుత్వానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవడానికి ఈ జనగణన కీలక ఆధారంగా నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. అందుకే ఈ శిక్షణ కార్యక్రమాన్ని అత్యంత ప్రాముఖ్యంతో నిర్వహిస్తున్నామని చెప్పారు. శిక్షణలో పాల్గొనే సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు అవసరమైన నైపుణ్యాలను ఈ కార్యక్రమం ద్వారా పొందుతారని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

జనగణన ప్రక్రియను పారదర్శకంగా, కచ్చితత్వంతో నిర్వహించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. అందుకు అనుగుణంగా సిబ్బంది పూర్తి స్థాయిలో నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలన్నింటిలోనూ సమగ్ర సమాచార సేకరణ జరగేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.

అదేవిధంగా, జనగణన సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రతి కుటుంబం తమ వివరాలను నిజాయితీగా అందించడం ద్వారా ఈ ప్రక్రియ విజయవంతం అవుతుందని తెలిపారు. ప్రజల సహకారంతోనే జనగణనను విజయవంతంగా పూర్తి చేయగలమని ఆయన అన్నారు. జిల్లా అభివృద్ధి ప్రణాళికలకు పునాది వేసే ఈ జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అధికారులు, సిబ్బంది, ప్రజలు కలిసి పనిచేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ పిలుపునిచ్చారు.

# దుర్వాసన దూరం దూరం

**- అయ్యా సర్పంచ్ ఒక్కసారి ఇటు చూడయ్యా....**
**- ఆశ్రమ పాఠశాల కంపుతో భరించలేకపోతున్నమ్...**

(అమ్రాబాద్) ఉమ్మడి మహబూబ్ నగర్ ఏప్రిల్ 17 (మనం బ్యూరో): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నీరు కార్చే విధంగా మన్ననూరు గ్రామంలో దాపరించిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామం లోని శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన జాతీయ రహదారి మార్గంలో ఆశ్రమ పాఠశాల బాలికల వసతి గృహం ఉన్నది. మురుగునీరు నిత్యం సెప్టిక్ ట్యాంక్ లోకి పంపించకుండా ప్రధాన వీధి బజారు వైపు వ్యర్థ మురుగు నీరు రావడం పట్ల గ్రామస్తులు అక్కడికి వెళ్ళగానే ముక్కున చెయ్యి వేసుకుని వెళ్తున్న పరిస్థితి అక్కడ దాపచ్చింది. చుట్టుపక్క ల గృహనివాసులు దుర్వాసనకు ఉండలేకపోతున్నామని ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. కంపునీరు నిల్వ ఉండడం పట్ల దోమలు, ఈగలు అధికమవుతున్నావని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. అయ్యా సర్పంచ్ గారు ఒక్కసారి ఇటువైపు చూడయ్యా అంటూ గ్రామస్తులు వేడుకుంటున్నారు. నిత్యం ఈ దారి నుండే ఉమామహేశ్వరం రహదారి బాటలో పంట పొలాలకు వెళ్లడానికి ఏం మార్గంగానే రైతులు వెళ్ళవలసి ఉంటుంది. ప్రధాన రోడ్డు మార్గం వెంట ఆశ్రమ పాఠశాల ఉంది. రోజుకు ఆయా శాఖల ఉన్నతాధికారులు చూస్తూ మౌనంగా వెళ్ళిపోతున్నారు తప్ప, పరిశుభ్రత విషయంలో ఎవరు





పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదం చెందుతున్నారు. పల్లె ప్రగతి ప్రణాళికలు మన్ననూరు గ్రామాన్ని ఎక్కడ అభివృద్ధి పథంలో తీసుకువెళ్లారు కూడా తెలియని పరిస్థితి దాపురించిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామ సర్పంచ్, కార్యదర్శి ప్రత్యేక దృష్టి సారించి మురుగు కాలువ నియంత్రణ పనులను చేపట్టే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# స్థాయికి మించిన ప్రకటనలు మానుకోండి

**పాలనపై దృష్టి పెట్టండి.**
**ఉమ్మడి మహబూబ్ నగర్ మాజీ జిల్లా సి డి సి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి.**

కొత్తకోట, ఏప్రిల్ 17 (మనం న్యూస్): ఉమ్మడి రాష్ట్రం నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత వెనుకబడ్డ దేవరకద్రను అభివృద్ధి చేసిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గారిని విమర్శించే స్థాయి మీది కాదని.. ప్రజలు మీకు ఓటుతో ఆశీర్వదించినందుకు పాలనపై దృష్టి సారించి ప్రజల మెప్పు పొందాలని మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ గారు, మాజీ జెడ్పిటిసి పొగాకు విశ్వేశ్వర్ గారు,



మాజీ ఎంపీపీ గుంతా మౌనిక మల్లేష్ గారు, మాజీ మార్కెట్ చైర్మన్ సాక బాల నారాయణ గారు, మాజీ సి డి సి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డిలు అన్నారు. శుక్రవారం కొత్తకోటలో విలేకరులతో మాట్లాడుతూ.. బిఆర్ఎస్ మాజీ మంత్రివర్యులు హరీష్ రావు గారి పై స్థానిక దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి గారు అవగాహన లేకుండా విమర్శించినందుకు..ప్రస్తుత ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి గారి వ్యాఖ్యలను మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గారు ఖండించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చి 28 నెలలు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు.కాకపోతే మదనాపురం దగ్గర బ్రిడ్జి పూర్తిస్థాయిలో ఆలన్న హయాంలో పూర్తి అయినది.. అదేవిధంగా కనిమెట్ట పాత జంగమాయ్యపల్లి బ్రిడ్జి విషయం పై ఆ గ్రామాల ప్రజలను అడిగి తెలుసుకోండి..అదేవిధంగా పామపురం వీర రాఘవపురం బ్రిడ్జి విషయంపై అక్కడ ప్రజలను అడిగి ఎవరు నిధులు తెచ్చి పూర్తి చేశారో అడిగి తెలుసుకోండి.. దీంతోపాటు అప్పరాలా తిప్పడం పల్లి బ్రిడ్జిపై,సీసీ కుంట బ్రిడ్జి నిర్మాణం పై కురుమూర్తి మరియు అమ్మాపూర్ ప్రజలను అడుగుతే తెలుస్తది.. అదేవిధంగా దేవరకద్ర బ్రిడ్జి పై, వర్నే ముత్యాలంపల్లి బ్రిడ్జి నిర్మాణం పై అక్కడి ప్రజలను అడిగితే వాస్తవాలు మీకు తెలుస్తది..చెక్ డ్యామ్ ల దగ్గర ఆగి ఉన్న నీళ్లలో మీరు దుంకి ఈత పడితే అక్కడ నిర్మించిన గోడలు పడిపోతాయా పకడ్బందీగా ఉంటాయో తెలుస్తది..ఆలన్నను విమర్శించే ముందు తమ స్థాయిని తెలుసుకుని మసలుకోవాలని హితవు పలికారు.

# గోల్డెన్ అవర్లో స్పందనతో ప్రాణ రక్షణ సాధ్యం

**ఐజీపీ గజరావు భూపాల్**
**ప్రమాద సమయంలో తొలి గంటే కీలకం -**
**సమాజం అప్రమత్తంగా ఉండాలి**
**డ్రైవర్లకు సీపీఆర్ శిక్షణ, కంటి పరీక్షలతో రోడ్డు భద్రతకు బలం**



కొత్తకోట, ఏప్రిల్ 17 (మనం న్యూస్): రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే స్పందించే తొలి గంటను 'గోల్డెన్ అవర్'గా పేర్కొంటూ.. ఆ సమయంలో సరైన వైద్య సహాయం అందితే ప్రాణాలను కాపాడటం సాధ్యమని ఐజీపీ డా. గజరావు భూపాల్ తెలిపారు. ప్రజలందరూ ప్రాథమిక చికిత్స, అత్యవసర స్పందనపై కనీస అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం కొత్తకోట పట్టణ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐజీపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఇంచార్జి ఎస్పీ డా. వినీత్ తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అంబులెన్స్, ఆటో, లారీ డ్రైవర్లు, యువత, విద్యార్థులు సహా సుమారు వెయ్యిమందికి గోల్డెన్ అవర్లో ఎలా స్పందించాలి, ప్రథమ చికిత్స ఎలా అందించాలి, బాధితులను ఎలా తరలించాలి అనే అంశాలపై నిపుణులచే శిక్షణ అందించారు.

అనంతరం డ్రైవర్లకు సీపీఆర్ శిక్షణతో పాటు కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా ఐజీపీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరిగే రోడ్డు ప్రమాదాల్లో సుమారు 50 శాతం మృతులు ద్విచక్ర వాహనదారులేనని ఆందోళన వ్యక్తం చేశారు. హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగం వంటి భద్రతా చర్యలు ప్రాణాలను కాపాడగలవని సూచించారు. ముఖ్యంగా 18 నుంచి 40 సంవత్సరాల మధ్య యువత అధికంగా ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు.

కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, గోల్డెన్ అవర్లో సమయానికి స్పందిస్తే ప్రమాదాల తీవ్రతను తగ్గించవచ్చన్నారు. ఇంచార్జి ఎస్పీ డా. వినీత్ మాట్లాడుతూ డ్రైవర్లు, యువత, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా పోలీసు అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు, డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన

**- ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన చర్యల పై శిక్షణ**

అచ్చంపేట ఏప్రిల్ 17 (మనం న్యూస్): నేటి సమాజంలో జరుగుతున్న అనేక రోడ్డు ప్రమాదాల ఆ సమయంలో తీసుకొని చర్యలపై అచ్చంపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రంగాపూర్ మరియు హాజీపూర్ గ్రామాలలోని రోడ్డు సేఫ్టీ కమిటీలకు శిక్షణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో అత్యవసర సమయంలో హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు మరియు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే చేయవలసిన సిపిఆర్ మరియు ప్రథమ చికిత్సల గురించి వారికి వివరించడం జరిగింది. ఈ ట్రైనింగ్ కార్యక్రమం అచ్చంపేట మెడికల్ సిబ్బంది ద్వారా ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అచ్చంపేట సిఐ నాగరాజు మన్ననూర్ ఎఫ్ ఆర్ ఓ , అచ్చంపేట ఎస్ఐ సద్దాం హుస్సేన్ అదేవిధంగా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.









# దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**– తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్**






అచ్చంపేట ఏప్రిల్17 (మనం న్యూస్): రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి బాధ్యతలు చేపట్టాక కొన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి. అయినప్పటికీ మిగతా ఎన్నో సమస్యలు అలాగే పెండింగ్లోనే ఉన్నాయి. ఇవే కాకుండా న్యాయబద్దమైన డిమాండ్లు సైతం అమలుకు నోచుకోవడం లేదు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయినప్పటికీ వారి నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. దీంతోనే పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ పిలుపు మేరకు రాష్ట వ్యాప్తంగా నేడు భోజన విరామ సమయంలో అచ్చంపేట ఆర్డీఓ యాదగిరికి మరియు మండల తహశీల్దార్ సైదులు కి వినతిపత్రాలను ఇవ్వడం జరిగింది. ఇదే విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ ప్రధాన డిమాండ్లు ఏ విధంగా ఉన్నాయి జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలి. రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలి. హెల్త్ కారడ్స్ తక్షణమే అమలు చేయాలి. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలి. పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలి. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలి. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగుల సంఘం జేఏసీ నాయకులు జేఏసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సనాతన బాలస్వామి , జిల్లా కోఆర్డినేటర్ మనెమోని శేఖర్, జెఏసి డివిజన్ ప్రెసిడెంట్ భీశ్వ, నాయకులు ఆంజనేయులు, కవిత, పద్మ , గోవర్ధన్, శివ, రాజు,శివ ప్రసాద్, అరవింద రావు, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

---



# హక్కుల వేదిక.. ఉద్యోగుల పతాక

**తెలంగాణ జేఏసీ పోరాటం–ఉద్యోగుల ఉద్యమ జ్వాల**

ఊరుకొండ ఏప్రిల్ 17 (మనం న్యూస్): తెలంగాణ గడ్డ పోరాటాలకు అడ్డ,ఆనాడు స్వరాష్ట్ర సాధనలో సబ్బండ వర్గాలను ఏకం చేసిన ఉద్యోగశక్తి,నేడు తమ ఉనికిని హక్కులను కాపాడుకోవడానికి ఐక్యతకు దీప్తిగా నిలుస్తోంది.తెలంగాణ ఎంప్లాయిస్ ,టీచర్స్, జాయింట్ యాక్షన్ కమిటీ, పెన్షనర్స్,జేఏసీ పిలుపు.కేవలం ఒక నిరసన కాదు,అది ఆత్మ గౌరవ ప్రస్థానం అంటూ శుక్రవారం ఊర్కొండ మండల తహసిల్దార్ యూసుఫ్ అలీకి మధ్యాహ్న భోజన విరామ సమయంలో మెమొరండం అందజేశారు.ఈ సందర్భంగా కార్మిక టీచర్స్ యూనియన్ సంఘటితమై ఐక్యంగా వ్యాఖ్యానిస్తూ 'సంఘటితమే శక్తి పోరాటమే ముక్తి'అనే నినాదంతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెన్షనర్లు ఒకే తాటిపై రావడం అభినందనీయమైన వేదికంటూ కలం పట్టిన చేతులు,పాలన నడిపే కాళ్లు,అనుభవం పంచేప్రాణాలు కలిసి కదం తొక్కుతుంటే,హక్కుల సాధన దిశగా అడుగులు పడక తప్పదని ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల వర్గం నేడు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మరోసారి పోరాట పట్టింది. తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ పెన్షన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ సాగుతున్న ఈ పోరాటం ఉద్యోగుల ఐక్యతకు అద్దం పడుతుందని నినదించారు.

**– డిమాండ్లకు న్యాయబద్ధత.**

ప్రభుత్వ యంత్రాంగంలో కీలకంగా ఉంటూ, అభివృద్ధికి చక్రాన్ని తిప్పే ఉద్యోగి,తన వాటాను అందించాల్సిన హక్కుల విషయంలో జాప్యం తగదని,పెండింగ్ లో ఉన్న డి ఏ లు,పిఆర్సి అమలు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ వంటి డిమాండ్లు విలాసాలు కావు మాకు అని,అవి మా జీవన సరళీకృతానికి అవసరమైన మౌలిక బాధ్యతలు అని వినమ్రంగా గుర్తించాలని 'నిరసన నిలకడ'నిర్భయౌలో ముందడుగు ఇదే మా జేఏసీ అసలైన బలం అంటూ సంఘటితంగా సాగుతున్న మా పోరాటం సంపూర్ణంగా దిగ్విజయవంతం కావాలని ఉద్యోగి సంతోషంగా ఉంటేనే రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తుందని జేఏసీ పిలుపుకు ప్రతి ఒక్కరూ స్పందించి హక్కుల కోటను కాపాడాల్సికోవాల్సిన సమయం ఆసన్నమైందని అప్రమత్తంగా ఉండి తెలంగాణ వ్యాప్తంగా ప్రతిఘటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఊరుకొండ మండల వ్యాప్తంగా వివిధ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు, పాల్గొనడం జరిగింది.

---

# నాసిరకం ఇసుకతో కల్వర్టు పనులు

**– అయ్యా వర్క్ ఇన్స్పెక్టర్ ఈ వర్క్ లో నీకెంత కమిషన్....?**

**– కాంట్రాక్టర్ కు వత్తాసు పలికిన వర్క్ ఇన్‌స్పెక్టర్ దస్తగిరి.....**





ఉమ్మడి మహబూబ్ నగర్ ఏప్రిల్ 17 (మనం బ్యూరో): ప్రభుత్వ పనులకు పంగనామం పెడుతూ నాసిరకం ఇసుకతో తూతూ మంత్రంగా పనులు చేసి లక్షల రూపాయలను దండుకుందామనే దూరుద్దేశంతో క్వాలిటీ లేకుండా ప్రభుత్వ పనే కదాని నిర్లక్షకు నీడలో ఓ కాంట్రాక్టర్ పనిచేస్తున్న వైనం.... నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని చెదురుబావి తండా గ్రామ సమీపంలో రూ. 60 లక్షల కల్వేటు పని కొనసాగుతుంది. ముఖ్యంగా దేవరకొండ, హాజీపూర్, శ్రీశైలం, అచ్చంపేట ప్రధాన రహదారికి పోయే మార్గంలో రూ. 60 లక్షల వ్యాయ౦తో కల్వేటు పనులు చేపట్టడం జరుగుతుంది. ఇట్టి పనులు నాసిరకమైన ఇసుక, సిమెంట్ వాడుతున్నారని పలువురు వాహనదారులు, ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. శుక్రవారం కల్వేటు పనుల విషయంలో పలు ఆరోపణలు వెలిగెత్తుతున్న సందర్భంగా మనం దినపత్రిక జరుగుతున్న దగ్గరికి వెళ్లి చూడడం జరిగింది. స్వయంగా అట్టి పనులను వర్క్ ఇన్స్పెక్టర్ దస్తగిరి దగ్గరుండి పనులు చేస్తు ఆపకుండా ఉండడం వెనక ఆయన వాటా ఈ పనిలో ఎంత అని పలువురు ప్రశ్నిస్తున్నారు. నిత్యం ఇదే రహదారి వెంట రోజుకు వందల సంఖ్యలో వాహనాలు వెళుతుంటాయి. అలాంటి కల్వేటు పనులలో నాణ్యత లేకుండా పనులు కొనసాగిస్తే లక్షల విలువైన కల్వేటు దీర్ఘకాలికంగా ఉండకుండా బూడిదల పోసిన పన్నీరులాగే అవుతుందని పలువురు కాంట్రాక్టర్ పై విరుచుకుపడుతున్నారు. తక్షణమే సంబంధిత ఏఈ, డిఈ స్పందించి నాణ్యత లేకుండా చేపడుతున్న కల్వేటు పనులను పూర్తిస్థాయిలో పర్యవేక్షించి కొన్ని కాలాలపాటు వాహనదారులకు ఉపయోగపడే విధంగా కల్వేటు పనులు ఉండాలని పలువురు కోరుచున్నారు. సంబంధిత కాంట్రాక్టర్ పద్మయ్యకు వర్క్ ఇన్స్పెక్టర్ దగ్గరుండి వత్తాసు పలుకుతూ పనులు చేయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో కల్వట్ పనులను పరిశీలించి నాణ్యతతో కూడే విధంగా పనులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు, వాహదారులు కోరుతున్నారు.

---

# వనపర్తిలో చలి వెంద్రాల ఏర్పాటు

**ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్**






వనపర్తి, ఏప్రిల్ 17 మనం న్యూస్: ప్రస్తుత వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న నేపథ్యంలో, వనపర్తి పురపాలక సంఘం కీలక చర్యలు చేపట్టింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణ ప్రజలు, అలాగే వివిధ గ్రామాల నుంచి పట్టణానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రధాన కూడళ్లలో చలి వెంద్ర కేంద్రాలను ఏర్పాటు చేశారు.

శుక్రవారం ఈ చలి వెంద్రాలను మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్ ప్రారంబించారు. మున్సిపల్ కార్యాలయం ముందు, గాంధీ చౌక్, రాజీవ్ చౌక్, కలెక్టర్ కార్యాలయం వంటి రద్దీ ప్రాంతాల్లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసి, శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఈ కేంద్రాలు రోజంతా పనిచేసేలా చర్యలు తీసుకున్నారు.

ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ ఎం. మాధవి రమేష్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య, రక్షణ దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. వేడి గాలుల ప్రభావం తగ్గించే దిశగా మరిన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మునిసిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పట్టణంలోని ఇతర ప్రాంతాల్లో కూడా అవసరాన్ని బట్టి మరిన్ని చలి వెంద్రాలు ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు వెంకటేష్, బండారు విజయలక్ష్మి, చుక్క జయశ్రీ డి.ఈ.ఈ యూనుస్, మేనేజర్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలకు ఎండల నుండి ఉపశమనం కల్పించేందుకు చేపట్టిన ఈ చర్యలను స్థానికులు అభినందిస్తున్నారు.

వేసవి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అవసరమైతే ఈ చలి వెంద్రాల సేవలను వినియోగించుకోవాలని వారు సూచించారు.